# ఆదిలాబాద్ - మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 25 ఫిబ్రవరి,2024,పేజీలు 8


## పెట్రోల్ పంపును ప్రారంభించిన
## జిల్లా కలెక్టర్,జైళ్ళ శాఖ డైరెక్టర్

ఆదిలాబాదు బ్యూరో,ఫిబ్రవరి24,సూర్య మేజర్ న్యూస్

ఆదిలాబాద్ పట్టణంలోని జిల్లా జైలు ఆవరణలో భారత్ పెట్రోలియం వారి సహకారంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,రాష్ట్ర



జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యా మిశ్రాతో కలిసి శనివారం ప్రారంభించారు. సమావేశంలో రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జైలు నందు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడం సంతోషకరమని,ఇది రాష్ట్ర జైళ్ల శాఖలో ఏర్పాటు చేయబడిన 30వ పెట్రోల్ పంపు అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఖైదీలకు ఉపాధి కల్పించడమే కాకుండా వారు జైలు నుండి విడుదలైన అనంతరం పెట్రోల్ పంప్ లలో ఉద్యోగాలు ఇస్తున్నామని తద్వారా వారు నేరప్రవృత్తికి దూరంగా ఉండేలా కృషిచేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు,ఖైదీలకు జీవనోపాధి కల్పించేందుకుపెట్రోల్ బంక్‌ను ప్రారంభించుకున్నామని అన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో నేరాలు మరింత తగ్గి జిల్లా ప్రశాంతంగా మారుతుందని, అదేవిధంగా జిల్లా జైలుకు తమ నుండి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ యన్. మురళి బాబు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల శాఖ నడుపుతున్న పెట్రోల్ పంపుల యందు నాణ్యమైన పెట్రోల్ పూర్తి ఖచ్చితమైన కొలమానంలో అమ్మబడుతుందని,అందువల్లనే రాష్ట్రంలో ప్రతియేటా బెస్ట్ పెట్రోల్ పంపులుగా ఎన్నికవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జైళ్ల శాఖ డిప్యూటి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ యం. సంపత్, అదనపు యస్.పి., బి.పి.సి.యల్. అధికారులు, జిల్లా జైలు పర్యవేక్షనాధికారి పి. అశోక్ కుమార్, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి
## - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




నిర్మల్ ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్

పల్స్ పోలియో కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అపుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులు 86290 మంది ఉన్నారని తెలిపారు. పట్టణ పరిధిలో 88, గ్రామీణ ప్రాంతాలలో 543 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించేలా గ్రామాలలో టాం టాం నిర్వహించాలన్నారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లు, పట్టణ ముఖ్య కూడళ్లలో కేంద్రాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఆశ, ఏ.ఎన్.ఎం, అంగన్వాడీ సిబ్బంది, మహిళల సంఘాలు, సంబంధిత శాఖల అధికారులు కార్యక్రమ నిర్వహణలో చురుగ్గా పాల్గొనాలని అదేశించారు. మారుమూల ప్రాంతాలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాల లోని చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 4, 5 తేదీలలో ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. అంతకుముందు ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన సీనియర్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డా. అతుల్ పల్స్ పోలియో కార్యక్రమ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డి.ఆర్.ఓ గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధనరాజ్, డి.ఆర్.డి.ఓ విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన
## జిల్లా వ్యవసాయ అధికారి - అంజిప్రసాద్

**సోన్, ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ శనివారం క్షేత్ర పర్యటనల్లో భాగంగా వరి పంటను పరిశీలించారు. వరి పంటను పరిశీలించి వరి లో ప్రస్తుతం బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు,అగ్గితెగులును గమనించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ మాట్లాడుతూ బ్యాక్టీరియా వ్యాప్తి నివారణకు తెగులు సోకిన మొక్కల నుంచి ఆరోగ్యకరమైన పంటకు నీరు పారకుండా చూసుకోవాలని, తెగులు ఆశించిన పొలంలో నత్రజని వేయకూడదని, ఆకు ఎండు తేగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, ప్లాంటోమైసిన్ 4 గ్రాములు లేదా పోషామైసిన్ లేదా స్ట్రెప్టోసైక్లిన్ 4 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి 2 నుంచి 3 సార్లు వారం వ్యవధిలో పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలాగే అగ్గితెగులు నివారణకు ట్రై సైక్లజిల్ 120 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,ఏఈఓ అంబాజీ,యువరైతు గోపి,రాజేశ్వర్, రైతులు పాల్గొన్నారు.



## రాజ్యాంగం పౌరులకు అందించిన
## అభివృద్ధి ఆయుధం "ఓటు హక్కు"

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

భారత రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన అభివృద్ధి ఆయుధం ఓటు హక్కు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందం సభ్యులు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం జిల్లాలోని సిర్పూర్ (టి) మండల కేంద్రంలో నూతన ఓటరు నమోదు, ఓటు ఆవశ్యకత, ఓటు హక్కు వినియోగంపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు విశిష్టతపై పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన గొప్ప ఆయుధం, దేశ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంచుకొని అభివృద్ధి, సంక్షేమాన్ని మారుమూల ప్రాంతాలలోని అర్హులైన లబ్ధిదారులకు అందించవచ్చని, దేశాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచవచ్చని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ హెచ్. ఆర్. మేనేజర్ మల్లేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సత్యనారాయణ, తహసిల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి దుర్గయ్య, సహాయ పంచాయతీ అధికారి రామ్మోహన్, ఇంచార్జ్ ఎంపీవో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది

## నారాయణ్ మహరాజ్,రాంసింగ్ మహరాజ్






**- భారీగా భవ్య దివ్య శోభా యాత్ర - చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టన భూమి పూజా**

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి24,సూర్య మేజర్ న్యూస్**

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై కలిగి ఉందన్ని నారాయణ్ మహరాజ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో సాయినగర్ హనుమాన్ మందిరం నుండి జ్వాలాముఖి దుర్గామాత మందిరం అందునాయక్ తండా వరకు నారాయణ్ మహరాజ్,రాంసింగ్ మహరాజ్ సమక్షంలో భవ్య దివ్య భారీ శోభా యాత్ర నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు యువకులు ఏకరూప దుస్తులు ధరించి జై శ్రీరామ్ అంటూ కలినడకతో ఉత్సాహంగా శోభా యాత్రను సాగించారు.అనంతరం కొమరం భీం చిత్రపటాన్ని నివలర్పించి ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠనకై భూమి పూజ చేశారు. ఈ మేరకు అందునాయక్ తండాలో ఏర్పాటు చేసిన సనాతన ధర్మ సేవా సమితి సమ్మేళన సభాలో 1100 వందల మంది సనాతన ధర్మంలో చేరారు. ఈ సందర్భంగా నారాయణ్ మహరాజ్ మాట్లాడరు హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.పలువురు బోధించిన ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, పి ఎసిఎస్ చైర్మన్ డొంగ్రే మారుతి పటేల్ సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు విశ్వనాథ్, దేవిదాష్ గోపాల్ సింగ్ వివిధ మండలాలకు చెందిన మహిళాలు,యువతి యువకులు పాల్గొన్నారు.



# 21 రోజు వరకు భీమన్న దీక్ష



**సిరికొండ ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్**


సిరికొండ మండలంలోని వాయిపేట్ గ్రామానికి చెందిన ఎస్టీ నాయకపోడ్ కులం వారు దేవల్ దండ్ పౌర్ణమిని పురస్కరించుకుని భీమన్న దీక్ష 21 రోజులు తీసుకుంటారు. దీక్షా తీసుకున్న వ్యక్తులు అనేక రకాల మైన పాటించే కటోరా మైన పద్ధతులు నియమ నిబంధనలు మూత్రం చేసిన ,మర్గుడొద్ది చేసిన,బయట వెళ్లిన ,వేరే వ్యక్తులను తాకిన స్నానం చేయవల్సిందే.పౌర్ణమిని పురస్కరించుకుని భీమన్న దేవులు రెండు రోజులు ముందే లేపి ఊరు చుట్టూ ఊరేగుంపుగా ఉత్సవంలో తమ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ఘనంగా జరుపుకుంటున్నారు.

# కడెం ప్రాజెక్టును సందర్శించిన ఇరిగేషన్ అధికారులు



**కడెం,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును ఇరిగేషన్ ఈఎన్సి జనరల్ అనిల్ కుమార్,సీఈ టి. శ్రీనివాస్,ఎస్ఈ సుశీల్ కుమార్,క్వాలిటి కంట్రోల్ ఈ ఈ గోవర్ధన్,డిసీఈ మధుసూదన్ రెడ్డి శనివారం సందర్శించి ప్రాజెక్టు స్థితిగతులను పరిశీలించరు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు పూర్తి స్థితిగతులు,గేట్ల మరమ్మత్తులు,లీకేజీలు,ప్రాజెక్టు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించామన్నరు.రానున్న వర్షాకాలంలోపు ప్రాజెక్టు సేఫ్టీకి సంబంధించిన మరమత్తుల పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉంచుతామన్నారు. ప్రస్తుతం లాస్ట్ వర్షాకాలం డ్యామేజ్ కు సంబంధించిన కొంత వరకు పనులు నడుస్తున్నయన్నరు. పూర్తి పనులకు సంబంధించి టెండర్రింగ్ ప్రాసెస్ జరుగుతుందని, అది పూర్తికాగానే వీలైనంత త్వరగా పనులను చేపడతామన్నారు. వచ్చే వర్షాకాలంలోపు కడెం ప్రాజెక్టు సేఫ్టీకి సంబంధించిన పూర్తి మరమ్మత్తుల పనులు చేసి సిద్ధంగ ఉంచుతామన్నారు. ఇందులో ప్రాజెక్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# లాస్య నందిత కి ఖానాపూర్ బి ఆర్ ఎస్ నాయకుల నివాళి

**ఖానాపూర్,ఫిబ్రవరి24, సూర్య మేజర్ న్యూస్ :**

సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల సంతాపం తెలిపి, బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మండల నాయకులు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకర విషయమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజ గంగన్న పేర్కొన్నారు. శనివారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద బిఅర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాస్య నందిత గారి చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. యువ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మృతి చెందడం కంటోన్మెంట్ నియోజకవర్గానికి తీరనిలోటని, చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచిన లాస్య మూడు నెలల్లోనే ఇలా అందరికీ దూరం అవ్వడం దురదృష్టకరమని అన్నారు. ఎంతో రాజకీయ భవిష్యత్ ఉన్న లాస్య మరణ వార్త, పార్టీ శ్రేణులను ఎంతో కలచి వేసిందనీ తండ్రి సాయన్న మరణం నుండి కోలుకోక ముందే ఈ విధంగా జరగడం చాలా బాధాకరమని అన్నారు.లాస్య నందిత కుటుంబసభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ మండల శాఖ ప్రగడ సానుభూతి తెలియజేస్తున్నామనీ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజ గంగన్న, మాజీ జడ్పీటిసి రాము నాయక్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలిల్, వాల్సింగ్,శ్రవణ్,ప్రదీప్, వెంకటప్పయ్య,దివాకర్,ప్రసాద్,నేత శ్యామ్,రమేష్, మేరేజ్,మహేష్, గోపాల్,నర్సయ్య ఇర్ఫాన్,మణికంత,లక్ష్మణ్, సుమన్ రామిడి మహేష్ చింటూ,బిఅర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా సురేందర్ రావు బాధ్యతల స్వీకరణ

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్.**

ఆదిలాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా సురేందర్ రావు శనివారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ గా,అదనపు ఎస్పి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నుండి బదిలీ అయి ఆదిలాబాద్ జిల్లాకు అదనపు ఎస్పీ పోస్టింగ్ పై వచ్చారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ సురేందర్ రావును వర్టికల్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, కార్యాలయం అధికారి ఏవో భక్త ప్రహల్లద , డిసిఆర్ పి.ఎన్ఐబి,ఫింగర్ ప్రింట్‌సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు తోట మురళి, ఇన్స్పెక్టర్లు నవీన్, సిసి గిన్నెల సత్యనారాయణ, సిబ్బంది ప్రభుదాస్, లఖన్ తదితరులు పాల్గొన్నారు.



**ఆదిలాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా సురేందర్ రావు**

# బదిలీపై వెళ్తున్న ఆర్కే7 డివైజిఎం సాయి ప్రసాద్‌కి ఏఐటీయూసీ ఘన సన్మానం



**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గనిలో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తూ రామగుండం రీజియన్ లోని ఆర్జీవన్ క్వాలిటీ మేనేజ్మెంట్ మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న డివైజిఎం సాయిప్రసాద్ కీ, శనివారం ఘనంగా పూల మొక్క ఇచ్చి శాలువతో సన్మానం చేయడం జరిగింది, తర్వాత ఆర్కే 7 కి కొత్తగా వచ్చిన మేనేజర్ ఎన్ శ్రీధర్ కి కూడా సన్మానించడం జరిగింది, తర్వాత మైసమ్మ తల్లి గుడి ఆవరణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రూప్ ఏజెంట్ రాముడు,ఆర్ జి -1 క్వాలిటీ మేనేజర్ సాయిప్రసాద్, డివైజియం ఆర్కే 7 మేనేజర్లు మొక్కలు నాటారు, ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య మాట్లాడుతూ సింగరేణిలోనే అతిపెద్ద భూగర్భగని అయిన ఆర్కే సెవెన్ లో రెండు సంవత్సరాలు గా డివైజియం సాయి ప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అవరోధించాలని, అలాగే కార్మికుల పట్ల డివైజియం సాయిప్రసాద్ చూపిన సేవలను వీరభద్రయ్య కొనియాడారు, ఈ సందర్భంగా ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ రాముడు మాట్లాడుతూ ఆర్కే 7 గనిలో డివైజియం సాయిప్రసాద్ ఆర్కె 7 గనినీ శ్రీరాంపూర్ ఏరియాలోనే 100% ఉత్పత్తి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు చేపట్టాలని అన్నారు, నూతనంగా వచ్చిన డివైజియం ఎన్ శ్రీధర్‌ను స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, ఏరియా సెక్రెటరీ మారేపల్లి సారయ్య, ఫిట్ సెక్రటరీ రవీందర్,అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ ప్రతాప్,షిఫ్ట్ సెక్రటరీలు, మైనింగ్ స్టాఫ్ ఇంజనీర్లు ప్రవీణ్, సుధీర్, అండర్ మేనేజర్లు రవీందర్,రాము,రాజు,శ్రీనివాస్ రవితేజ వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పై అవగాహన కల్పించిన ఏఎస్ఐ సురేందర్



**తలమడుగు,ఫిబ్రవరి24,సూర్య మేజర్ న్యూస్**
తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతి నెల నాలుగవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా ఈ శనివారం తలమడుగు మండల కేంద్రంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ కు విద్యార్థులను తీసుకువెళ్లి సందర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పై అదేవిధంగా పోలీసులలో ఎన్ని విధులు ఉంటాయి ఎంతమంది ఉద్యోగులు ఉంటారు ఎఫ్ఐఆర్ అంటే ఏంటి చార్జ్ షీట్ అంటే ఏంటి జీరో ఎఫ్ఐఆర్ అంటే ఏంటి అదేవిధంగా ఐపిసి ఎవిడెన్స్ యాక్ట్ గురించి అవగాహన కల్పిస్తూ 100 డయల్ పై తదితర మొదలైన అంశాలపై క్లుప్తంగా విద్యార్థులకు వివరిస్తూ ప్రాక్టికల్ గా చూపిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు, లలిత రెడ్డి వినోద్ రెడ్డి, మురళీధర్, రాజేందర్, సుమలత, రాకేష్, రవీందర్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటర్నల్ అభ్యర్థులకు అవకాశం కల్పించండి

### - శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు జెట్టి శంకర్రావు

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**
ఇటీవల సింగరేణి సంస్థ విడుదల చేసిన 139 మంది ఎక్స్ టర్నల్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఇంటర్నల్ అభ్యర్థులకు ముందుగా కేటాయిస్తే బాగుంటుందని ఐఎన్టియుసి శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు శనివారం ఆర్కే సిక్స్ గని గేట్ మీటింగ్‌లో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ నియమం ఎక్స్టర్నల్ 60శాతం ఇంటర్నల్ 40 శాతం విధానాన్ని మార్చాలని అన్నారు.అలాగే పర్సనల్ డిపార్ట్మెంట్, సివిల్, ఫారెస్ట్ విభాగాల్లో డిపెండెంట్లు గా చేరిన ఉద్యోగుల్లో చదువుకున్నవారు చాలామంది ఉన్నారని వారికి ముందుగా అవకాశం కల్పించి, లేని పక్షంలో ఎక్స్టర్నల్ అభ్యర్థులతో భర్తీ చేయాలని అన్నారు. ఆలా చేస్తే సంస్థలో ప్రమాదాలు జరుగకుండా ఉంటుందని అన్నారు. ఈ విషయంపై సింగరేణి సంస్థ అధికారులు ఆలోచించి ఇంటర్నల్ వారికి అవకాశం కల్పించాలని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ద్వార సింగరేణి యాజమాన్యాని, ప్రభుత్వాన్ని మైనింగ్ స్టాఫ్, ఇతర డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులు కోరుతున్నామని తెలిపారు.




# హాస్పిటల్లో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తాం

## ... డిఎంహెచ్వో నరేందర్ రాథోడ్





**తలమడుగు,ఫిబ్రవరి24,సూర్య మేజర్ న్యూస్**
తలమడుగు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా జిల్లా వైద్య అధికారి నరేందర్ రాథోడ్ తనిఖీ చేశారు.అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనా పనుల నాణ్యతను పరిశీలిస్తూ పనిచేస్తున్న కూలీలను మెటీరియల్ ఎలా వాడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేయడం జరిగింది.డిఎంహెచ్వో హాస్పిటల్కు వచ్చారని తలమడుగు గ్రామస్తులకు తెలియడంతో దగ్గర్లో ఉన్న ఎంపీటీసీ చంటి,గామస్తులు ఆయనను కలుసుకొని గత కొన్ని రోజుల నుంచి హాస్పిటల్‌లో రాత్రి సమయాల్లో సాయంత్రం సమయంలో ఎవరు ఉండడం లేదని రైతులు పేదవాళ్ళు హాస్పిటల్ కోసం వస్తే ఎవరు ఉండకపోతే వాళ్ల బాధ్యత ఎవరిదని జిల్లా అధికారులకు ప్రశ్నించారు.జిల్లా అధికారి దానికి స్పందిస్తూ త్వరలోనే మీ సమస్యలు తీరుతాయని ఇప్పటినుంచి అలాంటివి జరగకుండా చూసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. జిల్లా వైద్య అధికారి నరేందర్ రాథోడ్ తో తలమడుగు డాక్టర్ హరీష్, బేల డాక్టర్ వంశీకృష్ణ ,ఎంపీటీసీ చంటి తదితరులు ఉన్నారు.

# ముగిసిన వనదేవతల జాతర

## - ప్రత్యేక పూజలు చేసిన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ సిసిసి లోని ముక్కిడి పోచమ్మ ఆలయం వద్ద గల సమ్మక్క సారలమ్మ జాతర, శనివారం చివరి రోజు అయినందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తన మొక్కులు చెల్లించుకున్నారు. వనప్రవేశానికి ముందు నిర్వహించే పూజా కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఏటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించిన యజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీరాంపూర్ ఏరియా ఉద్యోగులు పరిసర ప్రాంత ప్రజలు అందరూ విచ్చేసి తమ మొక్కులను తీర్చుకోవడం చాలా సంతోషకరమైన విషయమని వనదేవతల ఆశీస్సులు మన అందరి పైన ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కె రఘు కుమార్, డీజీఎం (పర్) పి అరవింద రావు,ఏజెంట్ రాముడు,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్,సీనియర్ పిఓపి కాంతారావు,ఆలయ పూజారి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ గురుకుల ఆర్సిఓ ఆర్ ఎల్ సి లపై చర్యలు తీసుకోవాలి

### - మైనార్టీ గురుకుల పాఠశాలలో రిటైర్మెంట్ అయిన ఉద్యోగి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న వారిని తొలగించాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆర్ సి ఓ, ఆర్ ఎల్ సి ల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది, దానితో గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఏఎన్ఎం సిబ్బందిల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయింది, దీనికి ప్రధాన కారణము ఆర్సిఓ, ఆర్ ఎల్ సి ల పర్యవేక్షణ లేకపోవడం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వార్డెన్లు విద్యార్థులకు పెట్టిందే మెనూ అవుతుంది, దానితో విద్యార్థులు పౌష్టికాహారం అందక నాసిరకమైన భోజనం చేసి అనేక వ్యాధులకు గురవుతున్నారు, ముఖ్యంగా ప్రతి గురుకుల పాఠశాలలో విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారు, గతంలో చాలామంది విద్యార్థులు మృతి చెందారు, అదే రక్తహీనతతో ఆసిఫాబాద్ మైనార్టీ గురుకుల పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని మృతి చెందింది, దీనికి కారణం విద్యార్థులకు సరైన భోజనం అందించకపోవడం సరైన వైద్యం అందించక మరణిస్తున్నారు, సిబ్బంది విద్యార్థులపైన పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు, దానికి కారణం ఆర్ సి ఓ , ఆర్ ఎల్ సి లు ఒక్కరోజు కూడా పర్యవేక్షణ చేయకపోవడమే, అదేవిధంగా మైనార్టీ గురుకుల పాఠశాలలో రిటైర్మెంట్ ఆయన వారికి ప్రిన్సిపల్ బాధ్యతలు అప్ప చెప్పడం ఔట్సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న వారికి ప్రిన్సిపల్ బాధితులు అప్పజెప్పడం వారు స్థానికంగా ఉండకుండా రాకపోకలు కొనసాగించడం విద్యార్థుల పైన పర్యవేక్షణ లేకపోవడం జరుగుతుంది, వారిని వెంటనే తొలగించాలి రెగ్యులర్ వారికి ప్రిన్సిపల్ బాధితులు ఇవ్వాలి, ఆర్ సి ఓ ఆర్ ఎల్ సి లు కుమురం భీం జిల్లాకి దూరంగా ఉండటం సంవత్సరానికి ఒక రోజు రావడంతో మంత్రంగా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది,ఎస్సీ గురుకుల పాఠశాల ఆర్సిఓ మంచిర్యాల్‌లో ఉంటుంది, మైనార్టీ గురుకుల ఆర్ ఎల్ సి మంచిర్యాల్ లో ఉంటారు, ఎస్టి గురుకుల ఆర్ సి ఓ ఉట్నూర్ లో ఉండి, విధులు నిర్వహిస్తున్నారు, వారు ఆ జిల్లాలకే పరిమితమైయారు,కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను పూర్తిగా మర్చిపోయారు, గురుకులాలపై పర్యవేక్షణ చేయడం లేదు కాబట్టి ఇక్కడున్న ప్రిన్సిపాల్ అదే చదును ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ లు స్థానికంగా ఉండకుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు, రాత్రి సమయంలో గురుకుల సిబ్బంది విద్యార్థులపై పర్యవేక్షణ చేయడం లేదు, ఆర్ సి ఓ, ఆర్ ఎల్ సి ,లు పర్యవేక్షణ చేయకపోవడమే ప్రధాన కారణం కావున వారి పైన జిల్లా కలెక్టర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల కమిషనర్ లు ఆర్ ఎల్ సి, ఆర్ సి ఓ ల, పై , జిల్లా గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ సిబ్బంది లపై చర్యలు తీసుకోవాలని మైనార్టీ గురుకుల పాఠశాలలో రిటైర్మెంట్ అయిన ఉద్యోగి ప్రిన్సిపాల్ గా బాధితులు కొనసాగుతున్నారు ఔట్సోర్సింగ్ ఉద్యోగికి ప్రిన్సిపల్ వారి ఇద్దరినీ తొలగించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము, లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు టెంట్ వేసి ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ సిబ్బంది నిర్లక్ష్యమే షేక్ అంజుమ్ 9వ తరగతి విద్యార్థిని మృతికి కారణం

### - విద్యార్థిని మరణంకు కారకులైన గురుకుల ప్రిన్సిపాల్, ఏఎన్ఎం సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బబాపుర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ,ఏఎన్ఎం. సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు, దీనికి తోడు జిల్లా అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది, దానితో మైనారిటీ రెసిడెన్స్ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఏఎన్ఎం సిబ్బంది చేసేదే ఆటగా చెప్పిందే పాటగా కొనసాగుతుంది,దానితో అధికార యంత్రాంగము తుతూమంత్రంగా కొద్ది రోజులు పర్యవేక్షణ చేసి మళ్లీ యధాస్థితికి వచ్చారు, దానితో వసతి గృహాల్లో పనిచేస్తున్న వారిది ఇష్టారాజ్యం కావడం విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం పెట్టకపోవడం నాసిరకమైన మెనూ పాటించడంతో విద్యార్థులు అనారోగ్యాల తో మరణిస్తున్నారు, నిన్న కాక మొన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో షేక్ అంజుమ్ 9వ తరగతి విద్యార్థిని రక్తహీనత లోపించి రక్త కణాలు తగ్గి జ్వరంతో బాధపడి మృతి చెందింది దీనికి పూర్తి బాధ్యులు మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ ఏఎన్ఎం సిబ్బంది కారణం ఎందుకనగా విద్యార్థినికి జ్వరం వచ్చే సమయంలో వారు తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయిని ఇంటికి తీసుకెళ్లండి అనడంతో తల్లిదండ్రులు హుటాహుటిన వచ్చి ఆ విద్యార్థిని ఇంటికి తీసుకెళ్లి ఆస్పత్రికి తరలించడంతో అక్కడి డాక్టర్లు విద్యార్థినికి గత కొద్ది రోజుల నుంచి జ్వరం వస్తుంది రక్త కణాలు పడిపోయాయి అని చెప్పారు. నిన్న విద్యార్థిని మృతి చెందింది దానికి కారణం మైనారిటీ గురుకుల ప్రిన్సిపల్ ఏఎన్ఎం సిబ్బంది వారిపై పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది . జిల్లా అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వారిపై చర్యలు తీసుకుంటామాని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ గౌరవ సలహాదారుడు సయ్యద్ నిసార్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**గుడిహత్నూర్,ఫిబ్రవరి 24 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని మహంకాళి ఆలయం ప్రహరీ గోడ రవీందర్ నగర్ లో సీసీ రోడ్డు పనులకు శనివారం ఎమ్మెల్యే అనీల్ జాదవ్ భూమి పూజ చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు ప్రజలకు అందించే వైద్య సేవల గురించి డాక్టర్ శ్యామ్ సుందర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఆడే శీల, తిరుమల్ గౌడ్, పీఏసిఎస్ చైర్మన్ ముండే సంజీవ్, మాజీ సర్పంచులు తిరుమల్ గౌడ్,జాదవ్ సునీత,రవి నాయక్ నాయకులు జాదవ్ రమేష్, దోమకొండ సుధాకర్, మాధవ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ పార్వతుల కల్యాణం





**గుడిహత్నూర్,ఫిబ్రవరి 24 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని శివాలయంలో లోక కళ్యాణార్థం కీర్తిశేషులు మిట్టపల్లి రాజమ్మ రాజయ్య దంపతుల మనవలు మనమరాలు కలిసి శనివారం మాఘ మాసం పౌర్ణమి పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయంలో తెల్లవారుజామున మహా రుద్రాభిషేకం, మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ లు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు శివపార్వతుల వేషధారలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు బేత రమేష్, మిట్టపల్లి పరివారం కుటుంబ సభ్యులు బంధువులు మాజీ సర్పంచులు జాదవ్ సునీత తిరుమల్ గౌడు రవి నాయక్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**గుడిహత్నూర్,ఫిబ్రవరి 24 మేజర్ సూర్య న్యూస్**

మండలంలోని మన్నూర్ గ్రామానికి చెందిన కదం నారాయణ(41) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నారాయణ వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించే వాడు తన సొంత పనుల కోసం బయట అప్పులు చేశాడు చేసిన అప్పులు ఎలా తీర్చలోనని రోజు ఆవేదన చెందేవాడు దింతో మనస్తాపానికి గురై ఈ నెల ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎంపీ సోయం బాపూరావు



**బోథ్ టౌన్,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిలుగా ఎంపీ సోయం బాపూరావు హాజరై వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ క్రీడల వల్ల చాలా లాభాలు ఉన్నాయి అన్నారు. విద్యార్థులను కట్టడి చేసి చదువులోనే ప్రాధాన్యత ఇస్తున్నారు కాబట్టి శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగని పరిచయం చేశారు అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి అయిన తర్వాతనే చదువులతో పాటు క్రీడలకు సమున్నత ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. సంసద్ ఖేల్ స్పర్ధ ద్వారా గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి క్రీడలను నిర్వహిస్తారు అని అన్నారు.క్రీడాకారులందరినీ ఈ పోటీలలో పాల్గొమన్నారు.ఈ సందర్భంగా ఎంపీ సోయం బాపూరావు తన సొంత డబ్బులు 50000 రూపాయలు క్రీడాకారులను ప్రోత్సహించడానికి చైతన్య యూత్ ఆధ్వర్యం లో ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, జెడ్పిటిసి సంధ్యారాణి, స్థానిక సర్పంచ్ సుగుణ, దక్షిణ రైల్వే బోర్డ్ మెంబర్ జీవీ రమణ, మేస్త్రిం భూమన్న, రాజు యాదవ్, రాళ్ల బండి మహేంద్ర, గ్రామ ప్రజలు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు నష్టపరిహారం చెక్కుల పాపంపిణి



చిరుతపులి దాడిలో ఆవులను కోల్పోయిన రైతులకు ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు నష్టపరిహారం అందజేశారు. గుట్ట పక్క తండా గ్రామ రైతు చవాన్ గణేష్ కు రూ 18000/-, చింతలబోరి గ్రామ రైతు చవాన్ సోమ్ నాథ కు రూ 15000/- అందజేయడం జరిగింది. కార్యక్రమంలో అధికారులు ప్రమోద్, డి.వై.ఆర్.ఓ వినోద్ ఎఫ్.బి.ఓ, పరశురామ్, జూనియర్ అసిస్టెంట్, జాబిర్ పాల్గొన్నారు.

### భీమన్న దేవుణ్ణి దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బుగ్గారం బి గ్రామంలో ఉన్న భీమన్న గుట్టపై ఉన్న భీమన్న దేవుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. అనంతరం క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు భాహుమతి ప్రదానం చేశారు. నేరడిగొండ మండలంలోని కుప్టి గ్రామంలో ఉన్న శ్రీ శబరి మాత పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. వీరితో పాటు మండల ఎంపీపీ రాథోడ్ సజన్ మరియు గ్రామస్తులు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు తదితరులు ఉన్నారు.



## పల్లెల రూపురేఖలు మారుస్తాం

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల పరిధిలోని మర్లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి, భోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ పల్లెల్లో కావలసిన కనీస మౌలిక వసతులు కల్పించడానికి తనవంతు కూడా కృషి చేస్తానని, సమీప భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వా నిధుల




ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో టిఆర్ఎస్ పార్టీ నాయకుల అధికార దాహానికి, నాసిరక పనులకు, మిషన్ భగీరథ ద్వారా ధ్వంసమైన పల్లెలోని ప్రతి రోడ్డును తిరిగి నిర్మిస్తామని పట్టణాల్లో కల్పించే సౌకర్యాలు అన్ని పల్లెల్లో కూడా కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్, నిఖిల్ అప్ప, కమలాకర్, షేక్ అబుద్, కపిల్ జాదవ్, గజానంద్, సుభాష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

18 సం. ల వయసు నుండి ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలంలో గల గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరలో ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే నిర్వహించిన కళాజాత ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకుని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రలోభాలకు పాల్పడితే కంట్రోల్ రూమ్, సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సి విజిల్ పై అవగాహన కొరకు కరపత్రాలను పంపిణీ చేశారు. జాతరలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే చేపట్టిన కళాజాత ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.





# గురు సాహెబ్ మందిరం వద్ద భక్తుల పూజలు



**నేరడిగొండ ,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని టోల్ ప్లాజా సమీపంలో ప్రతి సంవత్సరం మథుర,లబానా సమాజానికి చెందిన దైవం గురు సాహెబ్‌ను ప్రజలు భక్తి శ్రద్దలతో దర్శించుకుంటారు.ప్రతి ఏటా ప్రత్యేఖ్య పూజలతో మందిర గోపురాన్ని మారుస్తారు. అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తారు. మథుర,లభానా సంస్కృతి ఆచారాలు ఆసక్తిగా ఉంటాయి. వివిధ తండాల నుండి మథుర,లభనాలు భారీ ఎత్తున తరలి వచ్చి మందిరం వద్ద సంస్కృతిక నృత్యలతొ ఆటా పాటలతో గడుపుతారు. వీరి రంగు రంగుల వేషధారణ అందరిని ఆకట్టుకుంటుంది. అనేక గ్రామాల నుండి ప్రజలు గురు సాహెబ్ మందిరానికి వస్తారు భక్తి శ్రద్ధలతో దేవుడిని పూజించూ కుంటారు.

# అప్పుల బాధతో యువకుని మృతి

**ముధోల్,24ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని కా ల్వగల్లికి చెందిన హాంగిరిగోల్ల రాము (38) అనే యువకుడు శుక్రవారం రాత్రి ఉరేసుకొని మృతి చెందినట్లు ఎస్సై సాయి కిరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాము చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులో వ్యవసాయ చేనులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య మృతిచెందారన్నారు. మృతునికి భార్య ,కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ముగిసిన సమ్మక్క -సారలమ్మ జాతర

**ముధోల్,24ఫిబ్రవరి,సూర్య, మేజర్ న్యూస్**

మండలంలోని ఎడ్ బిడ్ తండా గ్రామంలో గత నాలుగు రోజులుగా కొన సాగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర శనివారంతో ముగిసింది. ఈ సంద ర్భంగా సమ్మక్క-సారలమ్మలకు దేవా దాయ స్థాపకులు రేణుక మ్మ ప్రత్యేక పూజలను చేశారు. దీంతో జాతర ఆఖరి రోజు కావడంతో భక్తులు సమ్మక్క సారల దర్శించుకుని మొక్కులను చె ల్లించుకున్నారు. అనంతరం స మ్మక్క -సారలమ్మ తిరిగి వనంలోకి




ప్రవేశం వెళ్లారు.

# మాలి కులస్తుల రాస్తారోకో

**బెజ్జూర్,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో ప్రధాన రహదారిపై శనివారం మాలి కులస్తులు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగామంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని బోరంపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని వారన్నారు.లేనిపక్షంలో తాము రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తామని అన్నారు.ఎస్సై విక్రమ్ సంఘటన స్థలానికి చేరుకొని వారిని రాస్తారోకో విరమింప చేశారు.ఇట్టి రాస్తారోకోలో మాలి సంగం మండలాద్యక్షుడు ఆదె అశోక్,ఉపాధ్యక్షుడు సెండే బాపూరావ్,మాలి కులస్తులు టాకిరే తిరుపతి,కవిడే గోపాల్,నీకాడి బాపూరావ్,నీకాడి మోహన్,శంకర్ నిలయ్య,కావిడె సురేష్,రోషయ్య పాల్గొన్నారు.



# ప్రకృతిని,పక్షులను కాపాడటం మనందరి బాధ్యత



**బోథ్ టౌన్,ఫిబ్రవరి24,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలం పరిధి లోని కౌటా (బి ) గ్రామ పంచాయతీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రకృతి తో స్నేహం – పక్షులకు సహాయం కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సీనియర్ ఫ్యాకల్టీ, సీనియర్ పాత్రికేయులు, సామాజిక కార్యకర్త,ప్రజా ఉద్యమంలో చురుకైనా పాత్ర పోషిస్తూ విద్యార్థులకు, నిరుద్యోగులకు కెరీర్ గైడెన్స్, విద్య గూర్చి అవగాహన కల్పిస్తూ నిత్య మార్గదర్శి ఐనా జి.రమణ గౌడ్ మాట్లాడుతూ. పక్షులు వ్యవసాయ పంట పొలాలలోని క్రిమీ కీటకాలను తింటూ రైతుకు అధిక దిగుబడి రావడానికి సహాయపడుతున్నాయని, వాటిని చంపకూడదని, మొక్కల పువ్వుల పై వాలి పర పరగా సంఎర్కానికి తోడ్పడి మొక్కలపెంపకానికి ఉపయోగ పడుతున్నాయని, అటవీ అభివృద్ధిలో పక్షుల పాత్ర అధికం అని, ప్రతీ ఒక్కరు వేసవిలో పక్షులకు నీరు, ఆహారం అందించి పక్షుల కు సహాయపడాలని, పక్షుల కిల కిల రావాలా శబ్దం చే మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలియజేశారు.పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ. ఇజాక్ న్యూటన్ థర్డ్ లా అనేది ప్రకృతి నియమానికి వర్తిస్తుందని, నీవు ప్రకృతికి ఏమీ ఇస్తావో అది నీకు ఏదో ఒక సమయం లో రెట్టింపై వస్తుందని, మనమంతా ప్రకృతి మాత పిల్లలం అని, ప్రకృతి మనల్ని తల్లి లా కాపాడుతుందని, మొక్కలు నరికివేయడం, మొత్తాదుకు మించి రసాయనిక పదార్థలు వాడటం, అత్యధికంగా ప్లాస్టిక్ వినియోగం, ఫోన్ వినియోగం, పక్షులను వేటాడటం, వాగులో ఉసికే త్రవ్వడం, వాగు, నదులు, చెరువులలో వ్యర్థ, చెత్త పదార్థలు పారావేయడం, డీజే లాంటి అధిక శబ్దాలను కలిగించడం,శబ్ద, గాలి, నీటి, మృత్తిక కాలుష్యాలను కలిగించే చర్యలను తగ్గించి ప్రకృతిని, కాపాడాలని, మొక్కలను ఎక్కువగా పెంచాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, పక్షులను వేటాడొద్దు అని, అటవీ ప్రాంతంలోని కోతులకు, నీరు, పండ్లు లాంటివి, ఆవులకు నీటి తోట్టెలు ఏర్పాటు చేయాలని అలాగే మనిషికి ఆరోగ్యం, ఆయుష్షు, ఆనందం కేవలం ప్రకృతి ద్వారానే పెరుగుతుందని, ప్రకృతి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ. ఎన్నో ఒత్తిడిల నుండి దూరం చేస్తుందని,, ఇది మన సనాతన సాంప్రదాయం, మన భారతీయ జీవన విధానం అని తెలియజేశారు. పాఠశాల లో నీటి తోట్టే, బర్డ్ ఫీడర్ ఏర్పాటు చేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు రమణ గౌడ్ కి, జక్కుల వెంకటేష్ కి ప్రశంసిస్తూ శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శశిధర్ , ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు అవగాహనా కల్పించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు

**నేరడిగొండ ,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ప్రతి శనివారం జరుగుచున్న సంత వ్యాపారులతో జిల్లా అధ్యక్షులు రమణ మరియు జిల్లా కార్యదర్శి అమృత్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నష్టం వాటిల్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత వ్యాపారులదే అని అన్నారు. నిబంధనల ప్రకారం ఏడాదికి ఒకసారి ఎలక్ట్రానిక్ కాంటాలకు ప్రామాణిక తనిఖీలు నిర్వహించి, తూనికల కొలతలు శాఖ అధికారులతో ముద్ర వేయించుకోవాల్సి ఉంటుంది. సాధారణ త్రాసులను రెండు సంవత్సరాలకు ఒకసారి తనిఖీ చేయించి రెన్యూవల్ చేయించుకోవాలనే నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనలను పాటించాలని కోరారు. అదేవిదంగా బాట్లకు బదులుగా రాళ్ళని వాడకూడదని అవగాహనా కల్గించారు. వీటితో పాటు వినియోగదారుల హక్కుల పై అవగాహనా కలిగించారు. ఈ కార్యక్రమంలో సంతలోని వ్యాపారులు వినియోగ దారులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కలిగించిన సీఐ

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్**



కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా నెన్నెల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలపై మరియు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో అబ్జాలుద్దీన్ సిఐ బెల్లంపల్లి రూరల్, పి. శ్యామ్ పటేల్ , ఎస్. ఐ నెన్నెల్,కవిత ఎస్.ఓ ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరిగిపోయాయని, ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలు చేస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కు సీక్రెట్ పాస్వర్డ్ పిల్లలకు చెప్పకూడదని, పాస్వర్డ్ అవసరాన్ని బట్టి మారుస్తుండాలని,బ్యాంకుల నుండి మాట్లాడుతున్నాం అని మోసగాళ్లు మాట్లాడే అవకాశం ఉంది. కాబట్టి ఎట్టి పరిస్థితిలో పాస్వర్డ్ ,అకౌంట్ డీటెయిల్స్, ఓటిపి, చెప్పకూడదని బ్యాంకు నుండి కస్టమర్స్ కి ఫోన్ చేయడం జరగదని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే మెసేజ్లకు, లింకులకు, చార్ట్స్ కు స్పందించవద్దని తెలిపినారు సైబర్ ఫ్రాడ్ నివారణకు అవగాహన ఒక్కటే మార్గమని, చదువుకున్నవాళ్లు సాఫ్ట్వేర్ ఉద్యోగులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు.మీరు సైబర్ వారియర్స్ లాగా ఒక్కొక్కరు (10) మందికి ,మీ బంధుమిత్రులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారు మోసపోకుండా చూడాలని కోరినారు.ఎస్సై మాట్లాడుతూ ఇన్స్టంట్ లోన్ ఆప్స్ కు దూరంగా ఉండాలని, కస్టమర్ కేర్ నెంబర్ను గూగుల్ లో వెతకవద్దని ఆయా సంస్థల అధికారిక వెబ్సైట్ నుండి మాత్రమే పొందాలని,అపరిచిత ఫేస్బుక్ ,వాట్సప్ ,వీడియో కాల్స్ కు స్పందించవద్దని, లాటరీ వచ్చిందని కొంత సొమ్ము ట్యాక్సుల రూపేనా చెల్లించాలని వచ్చే కాల్స్ కి, ఉత్తరాలకి స్పందించవద్దని,అన్ వెరిఫైడ్ యాప్స్ వెబ్సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దని వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించవద్దని, ఓఎల్ఎక్స్ ,మ్యాజిక్ పిక్స్ ,99 ఎకర్స్ లాంటి యాపులలో ఆర్మీ జవాన్లమని అధికారులమని ఎవరైనా సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దని,ఈజీ రిటర్న్, కమిషన్ బేస్ సైట్లలో పెట్టుబడి పెట్టద్దని, పాస్వర్డ్, ఓటిపి పిన్ ,లాంటివి ఎవరికి ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయవద్దని,సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కానీ ,100 ,కానీ లేదా www.cybercrime.gov.in సైట్లో రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్ఐలు పోలీస్ అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక..

### జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా..అధ్యక్షులు: పిలుమాల్ల గట్టయ్య

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**

ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షులు తాండ్ర సతీష్, వెంగలదాస్ సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు నూతన



కమిటీని ప్రకటించారు.అధ్యక్షులు పిలుమాల్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి గంగారపు గౌతం కుమార్, కోశాధికారి మారపెల్లి వేణుగోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తాండ్ర సతీష్, వెంగళదాస్ సంతోష్ కుమార్, ముఖ్య సలహాదారుడు ఈదునూరి సారంగరావు, కార్యనిర్వాహణ అధ్యక్షులు అరెల్లి గోపికృష్ణ, ఉపాధ్యక్షులు నాంపల్లి గట్టయ్య ప్రచార కార్యదర్శి కొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి బండ అమర్నాథ్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పిలుమాళ్ళ గట్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు రావాల్సిన సంక్షేమ పథకాల కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం వార్తల రూపంలో సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న జర్నలిస్టులకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, సింగరేణి, ప్రభుత్వ అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సభ్యులు పిడి ప్రసాద్, గంగన్న, స్వామి, సదానందం, శ్రీనాథ్, రవి, వెంకటస్వామి పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల పై అధికారులకు సూచనలు చేసిన ఆర్డిఓ రాములు

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ ఆఫీస్ లో రాబోయే పార్లమెంట్ ఎన్నికల పై శనివారం మంచిర్యాల ఆర్డీవో రాములు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గానికి సంబంధించిన సెక్టరల్ అధికారులు,టీమ్స్,ఎస్ ఎస్ టి ,ఎఫ్ ఎస్ టి ,వి ఎస్ టి ,వివిటి,ఎన్సిసి అధికారులకు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో వారి యొక్క విధులు ఎలా నిర్వహించాలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది.ఈ ట్రైనింగ్ లోల జిల్లా మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ తాసిల్దార్ మందమరి,తాసిల్దార్ మంచిర్యాల రమేష్, మంచిర్యాల ఎలక్షన్ డ్యూటీ శ్రావణి, డిప్యూటీ తహసిల్దార్ గడియారం శ్రీహరి,అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి,ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**



పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆయన పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై చీఫ్ సూపెరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 కేంద్రాలలో 13345 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని అన్నారు. అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఇందుకోసం జిల్లాలో 47 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలో సి.సి.కేమేరాల నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. మారుమూల గ్రామాలనుండి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయా రూట్లలో అవసరమైన బస్లను నడపాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, అలాగే పరీక్షా సమయం పూర్తి అయినా తరువాతనే విద్యార్థులను బయటకు పంపాలన్నారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలో అనుమతించరాదనీ సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలనీ ఆదేశించారు. పటిష్ట బందోబస్తు మధ్యన ప్రశ్న, జావాబు పత్రాలను సంబంధిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పరీక్షా సమయాలలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలనీ అన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలను నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ గంగయ్య, ఆర్డీఓలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, డి.ఐ.ఓ పరశురామ్, చీఫ్ సూపెరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 1వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరణ

### - జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి సజీవన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులముల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు జిల్లాకు 1 సీటు కేటాయించడం జరిగిందని, అభ్యర్థులు జిల్లా వాసులై ఉండి జూన్ 1, 2017 నుండి మే 31, 2018 మధ్య జన్మించి ఉండాలని, సంబంధిత శాఖ ద్వారా జారీ చేయబడిన జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని, అభ్యర్థి పేరిట జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని, గ్రామీణ ప్రాంతాల వారు 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారు 2 లక్షల రూపాయలకు మించకుండా వార్షిక ఆదాయం కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలతో మార్చి 12వ తేదీ సాయంత్రం 3 గంటలలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని, మార్చి 15వ తేదీన లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 7013397514 లో, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చని, అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మేళా తాళాలతో గద్దె నుంచి తిరుగు పయనం అయినా సమ్మక్క సారక్క

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**



మందమరి ఏరియా ఆర్కే -1 ఎ గని సమీపము వద్ద సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా బుధవారం నుండి శనివారం మధ్యాహ్నం వరకు శ్రీ సమ్మక్క సారక్కలు కొలువుతీరి భక్తులను అనుగ్రహించారు, మందమర్రి ఏరియా ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డప్పు చప్పుళ్లతో మేల తాళాలతో సమ్మక్క గద్దె నుండి తిరుగు పయనం అయ్యారు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం లో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు ఎండి అక్బర్ అలీ, సాలేంద్ర సత్యనారాయణ, ఆర్కే-1 ఎ మేనేజర్ జయంత్, ఇతర నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈకేవైసీ క్యాంపు సేవలను వినియోగించుకోవాలి - ఏఈవో రాజ్ కుమార్

**పెంబి, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**


పీఎం కిసాన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పంటల పెట్టుబడి రూ.6,000 ప్రతీ సంవత్సరం నిరాటంకంగా పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలో రైతుల సహాయార్థం వ్యవసాయ శాఖ అధికారులతో ఆధ్వర్యంలో ఈ కేవైసీ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో భాగంగా సుమారుగా 60 మంది రైతులకు సంబంధించిన ఈ-కేవైసీ,ఇతరత్రా సమస్యలను అధికారులు పరిష్కరించారు.సోమవారం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ మరియు రైతులు పాల్గొన్నారు.



## గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 39 వ కళ్యాణ మహోత్సవానికి హాజరైన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ బైల్ బజార్ లోని శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 39 వ కళ్యాణ మహోత్సవానికి డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు హాజరైనారు.స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసారు పూజ అనంతరం శ్రీహరి రావుని నిర్మల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శివకుమార్ మరియు సభ్యులు ,ఆలయ కమిటీ వారు పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి మాత గోవిందమాంబ వారి చిత్ర పటాన్ని బహుకరించి శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమం లో శ్రీహరి రావుతో పాటు కాంగ్రెస్ నాయకులు కొట్టే శేకర్ ,మేడిపల్లి తాజా మాజీ సర్పంచ్ పద్మాకర్,గాజుల రవి కుమార్,సామ వికాస్ తదితరులు ఉన్నారు.



## స్వామివారికి పల్లకి సేవ

**నిర్మల్ ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్లోని ప్రాచీన దేవరకోట ఆలయంలో శనివారం స్వామివారికి వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హారతి ఇచ్చి పల్లకి సేవ నిర్వహించారు. నమో వెంకటేశాయ నమః అనే నామస్మరణతో ఆలయం మారిపోయింది.పట్టణంలోని పలు కాలనీల నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



## సిఎంపిఎఫ్ సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ - బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ కు సంబంధించిన పలు సమస్యల తక్షణ పరిష్కారం కోసం అధికారులు హామీ ఇచ్చారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలో గత గురువారం నిర్వహించిన సిఎంపిఎఫ్ 180వ ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో సింగరేణి బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ కు సంబంధించిన అనేక ముఖ్యమైన సమస్యలపై చర్చించడం జరిగిందని, ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి, ట్రస్టీ బోర్డ్ సభ్యుడు ఆశిష మూర్తి లు పాల్గొని సిఎంపిఎఫ్ ప్రధాన సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో బొగ్గు గని కార్మికులకు కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు త్వరలో అమలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని, అదేవిధంగా సిఎంపిఎఫ్ లో కొత్త నియామక ప్రక్రియను అనుసరించడంతో సిబ్బందిని పెంచుకోవడానికి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సిఎంపిఎఫ్ అన్ని ప్రాంతీయ కార్యాలయాలను ఆధునికరించడానికి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మే చివరినాటికి ఆన్లైన్ ప్రక్రియ మొత్తం పూర్తైయ్యే అవకాశం ఉందని సిఎంపిఎఫ్ కమిషనర్ తెలిపారన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్లో ఉన్న సిఎంపిఎఫ్ కేసులను పరిశీలించి, భవిష్యత్తులో సకాలంలో చెల్లింపులకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. పిఎఫ్, పెన్షన్ చట్టాన్ని సవరించడానికి బొగ్గు గని కార్మికులకు భవిష్యత్తులో సౌలభ్యం కలిగేలా కమిటీని ఏర్పాటు చేసి, కొత్త చట్టాన్ని రూపొందిస్తామని సమావేశంలో అధికారులు వెల్లడించారన్నారనీ, జబల్పూర్ లో ఉన్న ఎస్ఈసిఎల్ కంపెనీలోని కొన్ని ప్రాంతాల ఉద్యోగుల సిఎంపిఎఫ్ ఖాతాలను బిలాస్ పూర్ కు బదిలీ చేయడానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారన్నారు. డిహెచ్ఎఫ్ఎల్ కేస్ పై అత్యున్నత చర్యల ప్రక్రియ ప్రారంభమైందని, త్వరలో దోషులకు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారన్నారు. పెన్షన్ స్కీంను సమీక్షించడానికి కమిటీ ఏర్పాటుకు సమావేశంలో అంగీకారం కుదిరిందన్నారు.

# పేద ప్రజల సేవలో వెల్ఫేర్ సొసైటీ

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

పేద ప్రజలకు సేవ చేసేందుకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ముందుంటుందని సొసైటీ సభ్యులు తెలిపారు. మందమర్రి పట్టణానికి చెందిన అన్వేష్ సూర్య జన్మదినం సందర్భంగా పేద కుటుంబానికి చేయుతనందించి మానవత్వం చాటుకున్నాడు. పట్టణానికి చెందిన తడబాయిన అనసూర్య నిరుపేద కుటుంబానికి శనివారం అన్వేష్ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ అనసూర్య కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గతంలో కరోనా సమయంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించమని, కరోనాతో మృతి చెందిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా సొసైటీ ఆధ్వర్యంలో ఏదో రూపకంగా సహాయం అందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, నదిపట రాజు, ఎండి జావిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

